17వ
నేటి దినపత్రిక
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,28 జనవరి 2024

జంగారెడ్డిగూడెంలో ఫుడ్ కంట్రోలర్ ఆకస్మిక తనిఖీలు

ప్రాణ నష్టం జరిగాక వచ్చారా? అంటూ విమర్శలు

జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్:ఇటీవల జంగారెడ్డిగూడెంలో జరిగిన సంఘటనలు, వస్తున్న ఫిర్యాదుల దృష్ట్యా పై అధికారుల ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఆధ్వర్యంలో కె. రామరాజు,కుమారి డి.వి. కామ్య రెడ్డి ఫుడ్ సేఫ్టీఆఫీసర్లు జంగారెడ్డి గూడెంలోని వివిధ హోటల్స్, రెస్టారెంట్స్, స్వీట్ షాపులు, కిరాణా షాపులలో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆహార నమూనాలను సేకరించి పరీక్ష నిమిత్తం ఫుడ్ లాబరేటరీకి పంపిస్తామన్నారు. సేకరించిన ఆహార పదార్థాలు,

న్యూ భక్తాంజ నేయ స్వీట్స్ బేకరీ యందు బూందీ లడ్డు మైదా, అంబికా ఫ్యామిలీ రెస్టారెంట్‌లో చికెన్ ఫ్రై, రాజు ఫుడ్ కోర్ట్ యందు వేసిన శనగపప్పు, భామా రెస్టారంట్ యందు చికెన్ బిర్యానీ, రాజా పంతులుహోటల్ యందు కందిపప్పు, పెసరపప్పు, సాయి బాబాజీ ఇంటర్ప్రైజస్ యందు మినపగుళ్ళు, బన్సీ రవ్వ,

జె.బి.ఎన్. జంగారెడ్డిగూడెం లోని హోటల్స్, రెస్టారెంట్స్ స్వీట్ షాపులకను తనిఖీ చేశారు.పరిశుభ్రమైన పరిస్థితులు పాటించడం, డ్రైమేజీ వ్యవస్థను నిర్వహించడం వంటి సూచనలు ఇచ్చారు.ఆహార భద్రతకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉన్నచో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కి ఫోన్ నెంబర్ 9848316338 ద్వారా తెలియజేయవచ్చునన్నారు.కాగా ఎవరైనా కంప్లైంట్ చేస్తేనే దాడులు చేస్తారా? లేకపోతే తనిఖీలు చేయరా వారికి బాధ్యత లేదా? అనే విమర్శలు స్థానికంగా వెల్లు వెత్తుతున్నాయి. కలుషిత పానీ పూరి తిని ఇటీవల ఇద్దరు బాలురు మృతి చెందితే తప్ప కదలని ఫుడ్ సేఫ్టీ అధికారులు అంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. ఏదైనా సంఘటన జరిగితే తప్ప అధికారులలో చలనం రాదా అని చర్చించుకుంటున్నారు.

మళ్లీ వైసిపి ప్రభుత్వం వస్తేనే

సంక్షేమ పథకాల అమలు

వైయస్సార్ ఆసరా భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్ : రాష్ట్రంలో మళ్లీ తిరిగి వైకాపా ప్రభుత్వం వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, అందరికీ మంచి జరుగుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. మహిళలు చేతికిచ్చే ప్రతి రూపాయి సద్వినియోగం అవుతుందని గట్టిగా నమ్మే నాయకుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆ దృఢ సంకల్పంతోనే సంక్షేమ పథకాల ఆర్థిక లబ్ధిని నేరుగా మహిళల ఖాతాల లోనే సీఎం జగన్ జమ చేస్తున్నారన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు తాడేపల్లిగూడెం నియోజకవర్గం లోని తాడేపల్లిగూడెం నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుంచి వేల మంది మహిళలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలను సంఘటితపరిచి స్వయం సహాయక సంఘాలుగా ఏర్పాటు చేసి వారికి ఆర్థిక స్వావలంబన కల్పిస్తూ డ్వాక్రా గ్రూపులు ఏర్పడ్డాయి అన్నారు. 2019లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్రలో అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీ ప్రకారం 2019 ఏప్రిల్ 11వ తేదీ నాటికి రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉన్న 25 వేల 570 కోట్ల 80 లక్షల రూపాయల మొత్తం డ్వాక్రా రుణాలను మాఫీ చేసి ఆ మొత్తాన్ని నాలుగు విడతలుగా అక్కా చెల్లెమ్మల ఖాతాలలో జమ చేస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు నాలుగో విడత నిధులు కూడా జమ చేయడం జరిగిందన్నారు. భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా మహిళలకు ఇంత ఆర్థిక స్వేచ్ఛ ఇచ్చి ఆర్థిక స్వావలంబన చేకూర్చిన దాఖలాలు లేవన్నారు. ఇది ఒక్క మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అది కూడా వైకాపా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే ఘనత దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా కొనసాగితేనే ఈ పథకాలన్నీ అమలవుతాయనే నిజాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. ప్రతిపక్షాలకు అవకాశం ఇస్తే సంక్షేమ పథకాలు రద్దు కావడంతో పాటు వాలంటీర్, సచివాలయం వ్యవస్థలు కూడా రద్దు అవుతాయని ఉద్ఘాటించారు. కొట్టు సత్యనారాయణ కు మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ సభ నిర్వాహకులుగా వ్యవహరించారు. ఇంకా ఈ సభలో తాడేపల్లిగూడెం జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్, వన్ టౌన్ జెసిఎస్ కన్వీనర్ కొలుకులూరి ధర్మరాజు, మహిళా సమాఖ్యల ప్రెసిడెంట్లు మల్లిపూడి సుజాత,బోలెం రామలక్ష్మి లు మాట్లాడారు. తాడేపల్లిగూడెం ఆర్డీవో కే.చెన్నయ్య, ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కరరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, పెంటపాడు జడ్పిటిసి ఉప్పులూరి వరలక్ష్మి, పెంటపాడు ఎంపీపీ దాసరి హైమావతి, తాడేపల్లిగూడెం వైస్ ఎంపీపీలు కట్టా రంగబాబు, సూర్పని రామకృష్ణ, అన్నవరందేవస్థానం ట్రస్ట్ బోర్డ్‌మెంబర్ బొద్దాని విజయలక్ష్మి శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ నున్న శ్రీ నాగలక్ష్మి, తాడేపల్లిగూడెం మండలం పార్టీ ప్రెసిడెంట్ జడ్డు హరిబాబు, మహిళా ప్రెసిడెంట్ నూనె రాధ,యూత్‌ప్రెసిడెంట్‌ములకాలరాంబాబు, పెంట పాడు మండలంమహిళా ప్రెసిడెంట్ భావన ధాన్యలక్ష్మి, తాడేపల్లిగూడెం మండలం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ముప్పిడి వెంకట్రామిరెడ్డి (పెద్దబ్బు), సీనియర్ నాయకులు తమ్మిశెట్టి ఆదినారాయణ (చుక్కయ్య), ఇంకా పలువురు సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, వార్డుఇన్చార్జిలు పాల్గొన్నారు.

బీసీలను అణగదొక్కిన

వైసీపీకి ఓట్లు అడిగే హక్కు లేదు

– మాజీ ఎమ్మెల్యే ముద్దర బోయిన ధ్వజం

నూజివీడు, మేజర్ న్యూస్ :అధికార అండతో బీసీలను ఊచకోత కోసిన వైసిపి కి రానున్న ఎన్నికల్లో ఓట్లడిగే అర్హత లేదని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు పట్టణంలో శనివారం సాయంత్రం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ జయహో బీసీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలను వేధించిన వైకాపా నేతలను ప్రశ్నించిన పాపానికి 74 మంది అమాయకులను పొట్టన పెట్టుకున్నారని అన్నారు. దాదాపు ఐదు వేల మందిని దారుణంగా హింసించి.. అణగదొక్కే ప్రయత్నం చేశారని తెలిపారు. జగన్ ప్రభుత్వం బీసీలను ఎంతవరకు ఉద్ధరించిందో గుర్తించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ తెదేపాను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఇవేకాగా రాష్ట్రంలో పేదలకు ఇచ్చిన 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను కబ్జా చేసేందుకు చూస్తున్నారని బీసీ సబ్ప్లాన్ కింద విడుదల చేసిన 76,750 కోట్ల నిధులను వైసీపీ పక్క దారి పట్టించింది అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34% ఉన్న బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి రాజ్యాంగబద్ధ పదవులను బీసీలకు రాకుండా చేశారన్నారు. తెలుగుదేశం తోనే బీసీల అభివృద్ధి సాధ్యమని భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా దేశంలోని మొట్టమొదటిసారిగా బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా నిలవాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించిందన్నారు. ఇదే కాక గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 37 లక్షల మంది బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఇవ్వడం జరిగిందని ఆదరణ పథకం కింద 1130 కోట్లు చేతివృత్తుల వారికి కేటాయించి వారి అభివృద్ధికి కృషి చేశామన్నారు. చంద్రన్న భీమా పెళ్ళికానుక ఇలా అన్ని పథకాలలో బీసీల అభివృద్ధికి కృషి చేసిన ఘనత బీసీలదే అన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నూజివీడు నియోజకవర్గంలో అనేకమంది బీసీలకు బీసీ కార్పొరేషన్ల ద్వారా ఉపాధి కల్పించడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాలలో రహదారులు సీఎం రిలీఫ్ ఫండ్ నేరుగా లబ్ధిదారులకు అందేలా చేసామన్నారు. ఈ ప్రభుత్వంలో నూజివీడు నియోజకవర్గంలో ఏ ఒక్కరికైనా ఉపాధి కల్పించారా అధికారా పార్టీ ప్రజా ప్రతినిధులు చెప్పగలరా అంటూ ముద్దరబోయిన ప్రశ్నించారు. 1వ తేదీ వరకు ఆగడం ఎందుకు నూజివీడు నియోజకవర్గ అభివృద్ధిపై ఈ లోపే తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సమయం తేదీ మీరే చెప్పాలి అంటూ ఎమ్మెల్యేని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిసిలికులు గింజుపల్లి రమేష్ , నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త బర్మా ఫణి బాబు , నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మరిదు శివరామ కృష్ణ, నూజివీడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గా ప్రసాద్ , నూజివీడు పట్టణ పార్టీ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్, నూజివీడు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మరిదు శివరామ కృష్ణ నియోజకవర్గ పోల్ మానేజ్మెంట్ కో ఆర్డినేటర్ వాకా రాజకుమార్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఆరేపల్లి శ్రీను రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి తలపంటి రాజశేఖర్ రాష్ట్ర బీసీ సెల్ నాయకులు గోళ్ళ చింతలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపులి పాదముద్రలు సేకరించిన అటవీశాఖ అధికారులు

– సమాచారం తెలిస్తే
టోల్ ఫ్రీ నెం.1800-425-5909కి తెలిజేయాలి
– కదలికలు గమనించేందుకు బృందాలుగా అటవీశాఖ సిబ్బంది
– రాత్రి సమయంలో ఎవరూ తిరగవద్దు
: జిల్లా అటవీశాఖ అధికారి

ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు సెక్షన్ రామసింగవరం బీట్ పరిధిలో దెందులూరు మండలం పెరుగుగూడెం గ్రామ సమీపంలో సంచరిస్తున్న జంతువు పాదముద్రల పరిశీలించిన పిమ్మట పెద్దపులి పాదముద్రలుగా ప్రాథమికంగా నిర్ధారించడమైనదని జిల్లా అటవీశాఖ అధికారి రవీంద్ర ధామ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.ఏలూరు అటవీ క్షేత్రం ఏలూరు సెక్షన్ రామసింగవరం బీట్ పరిధిలో గల దెందులూరు మండలం పెరుగుగూడెం గ్రామ సమీపంలో మొక్కజొన్న తోటలో శరీరంపై బంగారు మచ్చలు కలిగిన జంతువును ఈనెల 26వ తేదీన కొంతమంది చూచి సదరు జంతువు పెద్దపులిలాగ ఉందని సమాచారం ఇచ్చియుండగా సదరు ప్రదేశాన్ని అటవీశాఖ సిబ్బంది క్షుణంగా పరిశీలించిన పిమ్మట సదరు ప్రదేశంలో జంతువు పాదముద్రలు సుమారు 18 సె.మీ. నిలువుగా 18 సె.మీ. అడ్డంగా కలిగియున్నవని,కనిపించిన జంతువు పాదముద్రలు పరిశీలించిన పిమ్మట అవి పెద్దపులి పాదముద్రలుగా ప్రాథమికంగా నిర్ధారించడమైనదన్నారు.ఈ జంతువు సంచరిస్తుందన్న వార్త గ్రామ ప్రజలకు తెలియడంతో వారు భయభ్రాంతులకు గురికాకుండా అటవీశాఖ సిబ్బందిని టీమ్ లుగా విభజించి పెద్దపులి కదలికలను నిరంతరం గమనిస్తు న్నామన్నారు.ఈ ప్రాంతంలో కనిపించిన పెద్దపులి వలన సదరు గ్రామానికి చెందిన ప్రజలకు, పశువులకు ఎటువంటి హానీ జరిగి యుండనప్పటికీ గ్రామ ప్రజలు అడవి జంతువు సంచరిస్తున్న ప్రదేశంనకు ఒంటరిగా వెళ్లరాదని, గేదెలను, ఆవులను, మేకలను సదరు ప్రదేశానికి తొలుకొని వెళ్లరాదని సూచనలు ఇవ్వడం అయిం దన్నారు.సదరు పెద్దపులి కదలికలు గురించి సమీప గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించడమై యిందన్నారు. సదరు జంతువు గురించి ఎటువంటి సమాచారం ఎవరికైనా తెలిసిన ఎడల అటవీశాఖకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబరు. 1800-425-5909కు తెలియజేయాలని ఆయన కోరారు. పెద్దపులి ద్వారా ప్రజల పెంపుడు జంతువులకు, వారికి, ఎట్టివి దమైన నష్టం కలిగిన ఎడల వెంటనే పైన తెలిపిన టోల్ ఫ్రీ నెంబ రుకు తెలియజేసిన ఎడల ప్రభుత్వం వారికి వెంటనే అటవీశాఖ ద్వారా నష్టపరిహారం చెల్లిస్తుందన్నారు పశువుల పాకలవద్ద రాత్రిపూట ఎక్కువ వెలుతురు వచ్చే విధంగా దీపాలను ఏర్పాటు చేసు కోవాలని రాత్రి సమయంలో బయట తిరగరాదని, ఇందు మూలంగా ప్రజలకు ఆయన తెలియజేశారు.పులికి ప్రజలు ఎవ రైనా ఏవిధమైన హానీ అనగా ఉద్దేశ్యపూర్వకంగా గాయపర చుట, చంపుట,చేసిన ఎడల వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం శిక్షార్హులని ఆయన తెలియజేశారు.వివిధ సామాజిక మాధ్యమాలలో పులిని గురించి వస్తున్న అవాస్తవాలను ఆయన కోరారు.

రాష్ట్రంలో కేసుల పరిష్కారంలో 5వ స్థానం

ఉమ్మడి ప.గో. జిల్లా లోక్ అదాలత్ కోర్టు గురించి జిల్లా జడ్జి వెల్లడి

ఏలూరు,మేజర్న్యూస్ : కేసుల పరిష్కార విషయంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కోర్ట్ రాష్ట్రంలో 5వ స్థానంలో నిలిచిందని ఫస్ట్ అడిషనల్ జిల్లా జడ్జ్ జి.రామగోపాల్ చెప్పారు.2024వ సంవత్సరంలో జాతీయ లోక్ అదాలత్ ల నిర్వహణపై స్థానిక న్యాయ సేవా సదన్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్, శాశ్వత లోక్ అదాలత్ చైర్ పర్సన్ ఏ.మేరిగ్రేసీ కుమారి లతో కలిసి పాత్రికేయుల సమావేశంలో వివరాలను తెలియజేసారు.ఈసందర్భంగా జడ్జ్ రామగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం ఇంతవరకు 4 జాతీయ లోక్ అదాలత్ లు నిర్వహించామన్నారు. జిల్లాలో గత సంవత్సరం 24 వేల 309 క్రిమినల్ కేసులు, 1301 సివిల్ కేసులు పరిష్కరించి, రాష్ట్ర స్థాయిలో 5వ స్థానంలో నిలిచామన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల ననుసరించి 2024 మర్చి నెల నుండి డిసెంబర్ నెల వరకు 4 పర్యాయములు జిల్లాలోని అన్ని కోర్ట్ లలోను మర్చి, 9వ తేదీ, మే,15వ తేదీ, సెప్టెంబర్, 14వ తేదీ, డిసెంబర్,14,2024తేదీలలోజాతీయలోక్ అదాలత్‌లు నిర్వహిస్తా మని చెప్పారు. జాతీయ లోక్‌అదాలత్‌లలో రాజీకి అర్హత కలిగిన అన్ని క్రిమినల్, సివిల్ కేసులను పరిష్కరించుకోవచ్చున్నారు. జాతీయ లోక్ అదాలత్ ప్రారంభమయ్యే ముందుగానే రాజీ కాదగిన కక్షిదారులు తమ కేసుల వివరాలను తెలియజేయవచ్చని, ఇరుపార్టీల వారితో ముందుగానే చర్చించి కౌన్సిలింగ్ ద్వారా జాతీయ లోక్ అదాలత్ తేదీ నాటికిసదరుకేసులుపరిష్కారానికిచర్యలుతీసుకుంటా మన్నారు.పేదరికం కారణంగా తమకు న్యాయంజరగలేదని ఏఒక్కరిలో భావనరాకూడదని ,అందరికీ సత్వర న్యాయం అందించాలన్నది లోక్ అదాలత్ ప్రధానధ్యేయమన్నారు.లోక్‌అదాలత్‌ల ద్వారా నిరుపేదలకు అందరికీ చట్టాలపై అవగాహన, ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా కోర్ట్‌లలో 4కోట్లకు పైగాకేసులుపెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సత్వరం పరిష్కరించడానికి లోక్‌అదాలత్‌ల ద్వారా వీలు కలుగుతుందన్నారు.లోక్‌అదాలత్‌ల ద్వారాపేదలందరికీ ఉచిత న్యాయ సహాయం అందించి బాసటగా నిలుస్తున్నామన్నారు.ప్రజలకు చట్టాలపై అవగాహనకు న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. రాజీ కాదగిన కేసులను గుర్తించి లోక్ అదాలత్‌ల ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి: రహదారి ప్రమాదాల బారిన పడి ఏటా లక్షలాది మంది మరణిస్తున్నారని, వీరిలో 67 శాతం మంది 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువత ఉండడం ఆందోళన కలిగించే అంశమని ఫస్ట్ అడిషనల్ జిల్లా జడ్జ్ జి. రామగోపాల్ చెప్పారు. కేంద్ర క్రైమ్ బ్యూరో లెక్కల ప్రకారం 2021 సంవత్సరంలో దేశవ్యాప్తంగా4 లక్షల 12 వేల 438 రోడ్డు ప్రమాదాలు సంభవించగా లక్షా 54 వేల 972 మంది ప్రాణాలు కోల్పోయారని, 2022 సంవత్సరంలో 4 లక్షల61వేల 312 ప్రమాదాలు సంభవించగా లక్షా 68 వేల 491 మంది మరణించారన్న. ఏటా 12 శాతం మేర ప్రమాదాలు,10శాతంమరణాలుపెరుగుతున్నాయన్నారు. జి.డి.పికూడా 3.14శాతం మేర తగ్గుతున్నది లెక్కలు తెలియజేస్తున్నా యన్నారు. ప్రమాదాల కారణంగా కుటుంబ పెద్దని కోల్పోయిన కుటుంబం పరిస్థితిని ఊహించలేమన్నారు.రోడ్డు ప్రమాదాలలో 98 శాతం హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, వ్యతిరేక దిశలో వెళ్లడం, మద్యం సేవించి వాహనం నడపడం, మితిమీరిన వేగం వంటిమానవతప్పిదాలకారణంగానే జరుగుతున్నా యని, వీటిపై యావత్తు ప్రజలు అలోచించి, ప్రమాదాల నివారణకు అందరూ సమిష్టి కృషి చేయాలన్నారు. ప్రమాదాల నివారణకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై భద్రత వారోత్సవాలు, మాసోత్సవాలు సమయంలోనే కాకుండా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రహదారిపై ప్రమాద హెచ్చరికలబోర్డులుఏర్పాటుచేయవలసిన అవసరం ఉందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ వయస్సు లేకుండాపాఠశాలల విద్యార్థులువాహనాలునడపకుండాతల్లితండ్రులు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. తాను పర్యావరణ పరిరక్షణ, రహదారి ప్రమాదాల నివారణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తానన్నారు.

చిరంజీవికి అభినందనలు తెలిపిన శ్రీ వై.యన్.కళాశాల యాజమాన్యం

నర్సాపురం, మేజర్న్యూస్ : స్థానిక శ్రీ వైయన్. కళాశాల పూర్వ విద్యార్థి, కొణిదల శివ శంకర వరప్రసాద్ తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రవేశించి ప్రతిభతో, కృషితో ఉత్తమ నటుడుగా, మెగాస్టార్ గా సాధించిన ఎన్నో విజయాల స్ఫూర్తితో అత్యున్నత శిఖరాలు అధిరోహించమే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా గతంలో పద్మభూషణ్ పురస్కారాన్ని పొంది శ్రీ వైయన్ కళాశాల పూర్వ విద్యార్థిగా కళాశాల కీర్తి ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేసి, భారత రెండవ అత్యున్నత పౌరపురస్కారంపద్మవిభూషణ్ అందుకోబో తున్న సందర్భముగా కళాశాల, సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డా. చినమిల్లి సత్యనారాయణ రావు పాలకవర్గ సభ్యులు, ప్రిన్సిపాల్, డీన్, టీచింగ్ నాన్-టీచింగ్ స్టాఫ్ శుభాకాంక్షలు తెలియజేసారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోచినమిల్లి మాట్లాడుతూమెగాస్టార్ డా. చిరంజీవి శ్రీ వై యన్ కళాశాల పూర్వ విద్యార్థిగా ఉన్న రోజులలోనే రిపబ్లిక్‌డే పెరేడ్‌లో పాల్గొన్నారని, కళాశాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో అనేక ప్రదర్శనలలో తననటనతో ఆకట్టుకోవడమే కాకుండా ఉత్తమ నటుడిగా కళాశాలలో గుర్తింపు పొందారన్నారు . చిరంజీవి ఎం.పి గా ఉండగా ఎం.పి లాడ్స్ నుంచి కళాశాలకు 50 లక్షలు ఇచ్చారని, దానికి ఆయన పేరుపై ఒకబిల్డింగ్ కట్టామని తెలియచేసారు. గత సంవత్సరం హైదరాబాద్‌లో జరిగిన కళాశాల పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో శ్రీ వై యన్ కళాశాల

అభివృద్ధికి తన సొంత నిధులతో మరింత విరాళం ఇస్తానన్నారని తెలుపుతూ,కళాశాలకేకాకుండా పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు ఎన్నో విధాలుగా సహాయం అందించారని, అన్నారు. పేరుపాలెం గ్రామాన్ని దత్తత తీసుకొని 6కోట్లుతో అభివృద్ధి చేసారని, కోవిడ్ సమయంలో వివిధ ప్రాంతాలకు ఆక్సిజన్ సిలేండర్స్ అందచేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడారని, ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ మెగాస్టార్ డా. చిరంజీవి చేస్తున్న సేవాభావాన్ని కొనియాడారు.పద్మ విభూషణ్ రావడం ఆయన స్వయంకృషి కి దక్కిన గౌరవమని, అటువంటి గొప్ప వ్యక్తి మా కళాశాల పూర్వ విద్యార్థి కావడం మాకెంతో గర్వకారణంగా ఉందని అన్నారు.

జగనన్న పాలన పట్ల ప్రజల్లో హర్షాతిరేకాలు

– ప్రభుత్వ భవనాలు ప్రారంభించిన మంత్రి కారుమూరి

తణుకు,మేజర్న్యూస్ : తణుకు నియోజకవర్గంలోని కాకుల ఇల్లిం ద్రపర్రు గ్రామంలో రాష్ట్ర పౌర సరఫరాల వినియోగదారుల వ్యవ హారాలు శాఖ మంత్రి డా,, కారు మూరి వెంకట నాగేశ్వరరావు "ప్రజా దీవెన పాదయాత్ర"లో భాగంగా నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం,విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం, సిసి రోడ్లు ను ప్రారంభించారు.అనంతరం శెట్టిబలిజ సంఘ పితామహుడు కీ.శే.స్వర్గీయ దొమ్మేటి వెంకట రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. రాష్ట్రంలో "జగనన్న ప్రభుత్వం" అందించిన ప్రజా సంక్షేమ పథకాలు, పరిపాలన విధానం పట్ల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి కారుమూరి రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో పొందిన లబ్దిని వివరిస్తూ "గడప గడపకు మన ప్రభుత్వం" బ్రోచర్లు లబ్ధిదారులకు అందజేశారు. మంత్రి వెంట కె.ఇల్లింద్రపర్రు సొసైటీ అధ్యక్షులు మల్లిరెడ్డి నాగార్జున, వైసీపి నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిషియన్స్ డే సందర్భంగా పతాకావిష్కరణ చేసిన నాయుడు

నర్సాపురం,మేజర్న్యూస్ : ఎలక్ట్రిషియన్స్‌డే సందర్భంగా శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సంఘం గౌరవ అధ్యక్షులు ఉంగరాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నాయుడు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగావారి సమస్యలు తెలుసుకుని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం నాయుడు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు రావి రమేష్ బాబు, అధ్యక్షులు కడిలి దొరబాబు,ఉపాధ్యక్షులు మోటూరి సుధాకర్,కార్యదర్శి కర్రి ప్రభాకర్,ట్రెజరర్ సింగంశెట్టి బాబ్జి,జాయింట్ ట్రెజరర్ వేంద్ర నాగరాజు,ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కొవ్వలి అభిమానులుపాల్గొన్నారు.

చిన్న వెంకన్నను దర్శించుకున్న అధికారులు

ద్వారకా తిరుమల,మేజర్ న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రంమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని శనివారం ఉదయం జీవి రామిరెడ్డి ఐజి, శివారెడ్డి డి.ఎన్.పి, కుటుంబ సమేతంగా సందర్శించారు.ఈ సందర్భంగా దంపతులకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు.ఆ తర్వాత ఆలయ ముఖ మండపంలో అర్చకులు వారికి స్వామి వారి శేష వస్త

నాయకులు,కార్యకర్తలు సహకరించాలి

–వైసిపి అభ్యర్థి కంభం విజయరాజు

జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ : చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ కంభం విజయరాజు శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి వైసీపీ నాయకులు కార్యకర్తలను పరిచయం చేసుకున్నారు. చక్రదేవరపల్లి గ్రామంలో సొసైటీ అధ్యక్షుడు సాయి రాజు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలను కలిసి 2024 ఎన్నికల్లో చింతలపూడి ఎమ్మెల్యే గా వైసీపీ తరపు నుండి పోటీ చేస్తున్నట్లు చెప్పి తన గెలుపుకు వైసీపీ నాయకులు కార్యకర్తలు సహకరించాలని కోరారు. వేగవరం గ్రామంలో అర్హులైన మహిళలకు విజయరాజు చేతుల మీదుగా గ్యాస్ కనెక్షన్ లు పంపిణీ చేశారు. తాడువాయి పంచాయితీ పరిధిలోని ముఖ్య నాయకులు కార్యకర్తలను కలిశారు.ఆ తర్వాత ఏ.పోలవరం, చిన్నవారిగూడెం, మైసన్నగూడెం,పట్టెన్నపాలెంలో, అక్కంపేట, తిరుమలాపురం,కేతవరం లో పర్యటించి వైసీపీ నాయకులు కార్యకర్తలను కలిసి తన గెలుపుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పోల్నాటి బాబ్జీ,వైసీపీ నాయకులు మండవల్లి విజయసారధి,గురజాల పార్థ సారథి, మల్నీడి బాబీ,అనిల్,కనికెళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మరో రోగిని ఆసుపత్రికి తరలించినందు వల్లే 108 రాలేదు

ఏలూరు,మేజర్‌న్యూస్ :కుక్కునూరు మండలం జిన్నెలగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి మహిళ ప్రసవంకు సంబంధించి వచ్చిన వార్తపై 108 జిల్లా మేనేజరు బి. వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు తెలియజేస్తూ కుక్కునూరు మండలంకు చెందిన 108 అంబులెన్స్ ఎపి39టిఎల్ 8569 మరోక వైద్యసేవల కేసులో నిమగ్నమైయుందన్నారు.

బర్లమడుగు గ్రామం నుండి డయాలసిస్ కేసుకు సంబంధించి ఈనెల 26వ తేదీ ఉదయం 8.21 గంటలకు పోన్ కాల్ రాగా ఆరోగిని జంగారెడ్డిగూడెం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి రోగిన ఆడ్మిట్ చేసి తిరిగి 11.05 గంటలకు తిరిగిరావడం జరిగిందన్నారు.

అందరి సమన్వయంతో ప.గో.జిల్లా అభివృద్ధి

– కన్నుల పండువగా జరిగిన'ఎట్ హోమ్'లో జిల్లా కలెక్టర్ ప్రశాంతి

భీమవరం,మేజర్‌న్యూస్ : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్థానిక జిల్లా కలెక్టర్ బంగ్లా ప్రాంగణంలో శుక్రవారం రాత్రి అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో కన్నుల పండువగా ప్రారంభమైన 'ఎట్ హోమ్' కార్యక్రమం జరిగింది.జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఏర్పాటు చేసిన తేనీటి విందులో జిల్లా యస్.పి.యు.రవి ప్రకాష్, జిల్లా జాయింటు కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, సెబ్ అడిషనల్ ఎస్పీ ఎటీవీ రవికుమార్, భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం ఆర్డీఓలు కె.శ్రీనివాసులు రాజు, యం.అచ్యుత అంబరీష్, కె.చెన్నయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌కానాలసంగీత్ మాధుర్,అన్ని శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు. కార్యక్రమ నిర్వహణకు ప్రధాన సమన్వయకర్తగా తాహాసిల్దార్ వై.దుర్గా కిషోర్ వ్యవహరించారు.జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారుల సమన్వయం, కృషి ఫలితంగా ఈ రోజు జిల్లా సుసంపన్నంగా ఉందన్నారు. జిల్లాలో అన్ని రంగాల్లో అన్ని సంక్షేమ పథకాలు,అభివృద్ధికార్యక్రమాలువేగవంతంగా సాగుతున్నందు లకు అభినందనలు తెలియజేసుకుంటున్నామన్నారు.అన్ని శాఖల అధికారుల సమన్వయంతో భవిష్యత్తులో జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తారని 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆకాంక్షిస్తున్నామన్నారు.ఈ2024వ సంవత్సరంలో అన్ని శాఖల వారీగా అభివృద్ధి ఫలాలు సమృద్ధిగా సిద్దించాలనిఆమెకోరారు.రాష్ట్రంలో పశ్చిమ గోదావరి జిల్లాను అభివృద్ధిలో ఓప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని జిల్లా కలెకర్ పి.ప్రశాంతి అధికారులనుకోరారు.చివరిగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్ని శాఖల అధికారులను ఆప్యాయ పలకరింపులతో అధికారులను ఆకట్టుకున్నారు.

వికసిత్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

– మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల

భీమవరం,మేజర్‌న్యూస్ : పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే వికసిత్ భారత్ లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల అన్నారు. కేంద్రం అందిస్తున్న పలుసంక్షేమపథకాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం భీమవరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల సాధికారత కోసం అందిస్తున్న వికసిత్ భారత్ లక్ష్యాను అందుకని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయుష్మాన్ భవ, సురక్షా యోజన, గరీబీ కళ్యాణ్, స్వామిత్వ, క్రిసాన్ క్రెడిట్, దీనదయాళ్ అంత్యోదయ, ఆవాస యోజన తదితర కార్యక్రమాలపై కమీషనర్ లబ్ధిదారులకు వివరించారు.కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ డిఇ విజయ్, టౌన్ ప్లానింగ్ ఎసిపి గౌరు, మున్సిపల్ రెవెన్యూ అధికారి,హౌసింగ్, పంచాయితీరాజ్‌అధికారులు, సచివాలయ సిబ్బంది, బిజెపి నాయకులు కోమటి,తోట గంగరాజు,అడబాలశివ, నాగాబత్తుల రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తాహసిల్దార్ కె.శ్రీనివాస్‌కు రిపబ్లిక్ డే పురస్కారం

ముదినేపల్లి,మేజర్‌న్యూస్ : రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ సేవ పురస్కారాన్ని ముదినేపల్లి మండల తాహసిల్దార్ కె.శ్రీనివాస్ కు లభించింది. ఏలూరు పేరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతుల నుండి తహసిల్దార్ కె.శ్రీనివాస్ అవార్డును,ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. రెవెన్యూ కార్యాలయంలో ఆర్ఐ పొట్లూరి శివకుమార్ ,సిబ్బంది నీలం రాజశేఖర్ రెడ్డి మరియన్న,విఆర్వోలు, వీఆర్ఏలు అభినందించారు.

అమ్మవారిని దర్శించుకున్న దేవాదయా శాఖ కమిషనర్...

భీమవరం,మేజర్‌న్యూస్ :భీమవరంలో వేంచేసి ఉన్న శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి ని శనివారం రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కమిషనర్ యర్రంశెట్టి భద్రాజీ ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగత పలికారు.వీరికి ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు నిర్వహించారు, వేదపారాయనుదారులు వేద ఆశీర్వచనం అందచేసినారు.ఈ కార్యక్రమం లో దేవదాయ ధర్మదాయ శాఖ డిసి.విజయరాజు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు, ధర్మకర్తలు ముత్యాల రామారావు, రామాయణం సత్యనారాయణ, చెల్లంగి శేషగిరి, ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వహణాధికారి యర్రంశెట్టి భద్రాజీ పాల్గొని శేషవస్త్రం ప్రసాదాలు అందచేసినారు.

ఉద్యాన శాఖాధికారికి ఉత్తమ అవార్డు

టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :వృత్తి పట్ల అంకితం భావంతో పనిచేస్తే అవార్డులు అవే వస్తాయి అనడానికి టి.నరసాపురం మండలం హార్టికల్చర్ ఆఫీసర్ జి.కల్పతి నిదర్శనం.75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని లక్పతి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతులు మీదుగా శుక్రవారం జిల్లా ఉత్తమ హార్టికల్చర్ అవార్డు అందు కున్నారు.లక్పతిని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డుతో మరింత భాద్యతతో పనిచేస్తాను అన్నారు.

స్టాఫ్ నర్స్‌కి సేవా పురస్కారం

భీమవరం,మేజర్‌న్యూస్ :భీమవరం ఏరియా హాస్పటల్లో ఉత్తమ సేవా కనపర్చిన స్టాఫ్ నర్స్ కంకట ప్రశాంతి కుమారికి ఘనతంత్ర దినోత్సవం సంద ర్భంగా డ్యూటీలో ఆవిడ చేసిన కృషిని గుర్తించి సూపరిండెంట్ వీరాస్వామి చేతులమీదుగా సేవ ప్రశంసా పత్రమునుఅందించి సత్కరించారు.అనంతరం వీరస్వామి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో, మరిఇతర సమయాల్లో కూడా తన డ్యూటీ పట్ల శ్రద్ధతో పనిచేసి పరువులు ప్రశంసలు పొందారని కొనియాడారు.

రాష్ట్ర సర్వతోముఖాభి వృద్ధి బాబు తోనే సాధ్యం

టి.నరసాపురం,మేజర్‌న్యూస్:రాష్ట్ర సర్వతోముఖాభి వృద్ధి చంద్ర బాబుతోనే సాధ్యమని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని తిరుమలదేవిపేట పంచాయితీ పరిధిలో ఉన్న ఎస్సీ కాలనీలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నాయకులు ఇంటింటికి తిరిగి తెలుగు దేశం పార్టీ మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే 18 ఏళ్ళు నిండిన మహిళలకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 15 వందలు, తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థులకు 15వేలు, దీపం పథకం ద్వారా ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు, అన్నదాతలకు ఏడాదికి 20 వేలు, నిరుద్యోగులకు నెలకు 3 వేలు నిరుద్యోగ భృతి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వడ్డే శ్రీను,తోట నాయుడు, పండు, వీర్రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

కలిదిండి,మేజర్‌న్యూస్ :సంపాదించిన దానిలో ఎంతో కొంత సేవా కార్యక్రమానికి వెచ్చించి వృద్ధులు పేదలపై మానవత్వాన్ని చాటుకోవాలని ఎమ్మెల్యే దూలం.నాగేశ్వరరావు సూచించారు. శనివారం కలిదిండి పంచాయతీ కార్యాలయంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పేదలకు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ చేస్తున్న సహాయం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పెటేటి. వివేకానంద, సంస్థ అధ్యక్షులు గోదావరి, సత్యనారాయణ, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి. శ్రీదేవి, సర్పంచి మసిముక్కుల. మారుతి ప్రసన్న, వైస్ ఎంపీపీ కట్ట. నాగలక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ వడుపు. రామారావు, పడమట పాలెం సర్పంచి సానా.మీనా సరస్వతి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ పాము. రవికుమార్, మారు బోయిన. రత్నారావు, చెక్క, జగన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ పి.వెంకటేష్‌కు అభినందనల వెల్లువ

– రెండేళ్ల పదవీకాలం పూర్తిచేసుకున్న సందర్భంగా సత్కరించిన అధికారులు

ఏలూరు,మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి రెండేళు పూర్తిచేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ కు పలువురు న్యాయ, పోలీస్ ఉన్నతాధికారులు, వివిధశాఖల జిల్లా అధికారులు అభినందనలు తెలిపారు.జిల్లా కలెక్టర్‌గా రెండు సంవత్సరాలు పూర్తిచేసుకొని 3వ సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా జిల్లా అధికారుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్‌ను జిల్లాప్రధాన న్యాయమూర్తి సిహెచ్ పురుషోత్త మకుమార్, డిఐజి జి.వి.జి అశోక్ కుమార్,పూలమాల శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేసారు.ఒక జిల్లాని ప్రగతిపథంలో తీసుకువెళ్లడం సామన్యమైన విషయంకాదని జిల్లా కలెక్టర్‌గా అన్ని విభాగాల్లోను అధికారులను సమన్వయపరిచి మార్గదర్శకత్వాన్ని అందిస్తూ తగిన సలహాలు, సూచనలతో జిల్లా సర్వతోముఖాభివృద్ధికి వె. ప్రసన్న వెంకటేష్ కృషిచేస్తున్నారని పలువురు పేర్కొన్నారు. అదే విధంగా గోదావరి వరద ముంచేత్తిన ప్రకృతి మిఛాంగ్ తుఫాన్ రూపంలో విశ్వరూపం ధరించినా మొక్కవోని ధైర్యంతో సహాయ పునరావాస చర్యలను నిర్వహించి ముఖ్యమంత్రి ప్రశంసలను కూడా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చూరగొన్నారన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ పురుషోత్తమకుమార్, ఏలూరు రేంజ్ డిఐజి జివిజి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆయా

రంగాల్లో జిల్లాను ముందు వరుసలో ఉంచేందుకు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కృషి అభినందనీయమని ఇదే స్ఫూర్తితో వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మొదటి అధనపు జిల్లా జడ్జి జి.రామ్ గోపాల్‌తో పాటు పలువురు న్యాయమూర్తులు,జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, ఐటిడిఎ పివో యం సూర్యతేజ, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ, డిఎఫ్ఓ రవీంద్రదామ, సెబ్ జాయింట్ డైరెక్టర్ ఎన్ సూర్యచంద్రరావు, డిఆర్ఓ యం. వెంకటేశ్వర్లు, ఆర్డిఓలు ఎన్ఎస్ కె ఖాజావలి, ఎ.అద్దయ్య,స్పెషల్‌డి ప్యూటీకలెక్టర్లుజివివి సత్యనారాయణ, కె.బాబ్జి,బానుశ్రీ, హౌసింగ్ పిడి కె.రవికుమార్,డిఆర్డిఏపిడిడా.ఆర్.విజయరాజు,తహశీల్దార్ బి.సోమ శేఖర్,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మ ప్రచార పరిషత్ వారోత్సవాలు

పాలకొల్లు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధార్మిక పరిషత్ , దేవదాయధర్మాదాయశాఖసంయుక్త ఆధ్వర్యంలో పాలకొల్లు శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామివారి దేవస్థానము నందు శనివారం ధర్మ ప్రచార వారోత్సవాలు ప్రారంభించిన రాము సత్యనారాయణ , కమీషనర్, దేవాదాయశాఖ, విజయవాడ వారు.ఈ కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యులు మేకాశేషుబాబు, రాజమహేంద్రవరం రీజనల్ జాయింట్ కమిషనర్ యం.వి. సురేష్ బాబు, కాకినాడ ఉప కమీషనర్ మేడేపల్లి విజయరాజు ,జిల్లా దేవాదాయశాఖ అధికారి ఈ.వెంకట సుబ్బారావు, కార్యనిర్వహణాధికారులు,సిబ్బంది,ట్రస్టీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, సామూహిక మంగళ గౌరి కుంకుమ పూజలు , నిర్వహించారు ఈ కార్యక్రమ ఏర్పాట్లు ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు పర్యవేక్షణలో యాళ్ల సూర్యనారాయణ కార్యనిర్వహణాధికారి పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలకు ఫ్యాన్‌లు బహుకరణ

పాలకొల్లు, మేజర్ న్యూస్:మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాల లంకల కోడేరు–2కు ప్రముఖ పారిశ్రామికవేత్త. లయన్స్ డిస్ట్రిక్ట్ లిటరసీ డైరెక్టర్ పి.ఎన్.డి.వి.ప్రసాద్‌సౌజన్యంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుత్తుల శ్రీనివాస్‌కి 4 ఫ్యాన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాలు వినియోగించుకుని. దాతల ఇస్తున్న సహకారంతో విద్యార్థిని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో జివిఎస్‌విఆర్‌యం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్. విద్యా శాఖ మండల కోఆర్డినేటర్ తోకల.జనార్ధన్ పాల్గొన్నారు.. భవిష్యత్తులో పాఠశాలకు ఏ అవసరం వచ్చిన తన సహకారం ఉంటుందని దాత చెప్పారు.మండల వైస్ ఎం .పి.పి. ఎన్నాబత్తుల నాగేశ్వరరావు,కర్ణి జోగయ్య దాతను అభినందించారు

31 నుండి జరిగే ఆడుదాం ఆంధ్ర విజయవంతం చేయాలి

– జిల్లా జాయింటు కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఆదేశం

భీమవరం,మేజర్‌న్యూస్ :శనివారం జిల్లా జాయింటు కలెక్టర్ ఛాంబరు నందు జనవరి 31 వ తేదీ నుండి ఫిబ్రవరి 05 వ తేదీ వరకు జరిగే జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలపై ఆర్డీవో కె శ్రీనివాసులు రాజు, సంబంధిత అధికారులతో జిల్లా జాయింటు కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, మండల, నియోజక వర్గ స్థాయిలో జరిగిన స్ఫూర్తితో జిల్లా స్థాయిలో జరిగే ఆడుదాంఆంధ్రపోటీలనువిజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గంలో పాల్గొన్న క్రీడాకారులందరూ జిల్లా స్థాయిలో అందరూ పాల్గొనేలా చూసి, పెద్ద ఎత్తున ప్రజలు, క్రీడా అభిమానులు పాల్గొనేలా చూడాలన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న క్రీడా కార్యక్రమాలను తెలుసుకుని, అధికారులకు జిల్లా జాయింటు కలెక్టర్ దిశా నిర్దేశం చేసారు. గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వం వివిధ దశల్లో క్రీడా పోటీలను నిర్వహించుటలో అధికారులు చురుకైన పాత్ర పోషించాలన్నారు. త్రాగునీరు, మెడికల్ క్యాంపులు, ఫస్టు ఎయిడ్ బృందాలు, తగినన్ని క్రీడా సామాగ్రి, తదితరు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని విజయవంతంచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, డిఎల్డివో ఏవి అప్పారావు, తహశీల్దారు వై.రవికుమార్, పురపాలక సంఘ కమీషనర్ యం.శ్యామల, యంపిడివో కె.వెంకట లక్ష్మి, డియస్డివో యం.రాజేష్, పిడి పిఇటి అసోసియేషన్ సెక్రటరీ యం డి కుదుష్, యస్ జియఫ్ సెక్రెటరీ పియస్ యన్ మల్లేశ్వరరావు, చీఫ్ కోచ్ డా.యం దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

మరోసారి జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

ప్రభుత్వ విప్ ముదునూరి

నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :మహిళల సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.

మండలంలో గొంది,చిట్టవరం,కొత్తనవరసపురం,పాత నవరసాపురం, సరిపల్లి, లిఖితపూడి,కొప్పర్రు, మల్లవరం, మల్లవరం లంక, కె బేతపూడి, సీతారాంపురం నార్త్, సీతారాంపురం సౌత్, గ్రామాలకు చెందిన వైయస్సార్ ఆసరా నాలుగో విడత డ్వాక్రా సంఘాల మహిళలకు శనివారం సీతారాంపురం సౌత్ గ్రామంలో హై స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమం కు ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 10, గ్రామాలకు చెందిన 404 డ్వాక్రా గ్రూపులు 4040 మంది అక్క చెల్లెమ్మలకు రూ: 6.97, కోట్లు విలువ గల నమూనా చెక్కును ఆయన అందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా పురోగతి సాధించాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందించడంలో మహిళలను ముందు వరసలో నిలబెట్టారని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో పేదలు బలహీన వర్గాల మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను అనుకున్న సమయానికి ఐదు సంవత్సరాల కాలంలో 99 శాతం పైగా అమలు చేశామని ఆయన అన్నారు. ప్రతి వ్యక్తికి ప్రతి మహిళకు ఐదు సంవత్సరాల కాలంలో వ్యక్తిగతంగా రూ:2.50 లక్షలు ప్రత్యక్షంగా ప్రభుత్వం లబ్ధి చేకూర్చడం జరిగిందని ఆయన అన్నారు. మరింతగా రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న మరిన్ని కార్యక్రమాలు చేయడానికి మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. పేదరిక అనే రాక్షసిని జయించడానికి ఆసరా, చేయూత, అమ్మఒడి, కాపు నేస్తం, రైతు భరోసా, వంటి పథకాలను ప్రవేశపెట్టి మహిళ యొక్క స్థితిగతులను మార్చడం జరిగిందని ఆయన అన్నారు.

మండలంలో 15 77 డ్వాక్రా మహిళల గ్రూపులకు 15,770 మహిళ సభ్యులకు ఒక్క నాలుగో విడతలో రూ:15 కోట్ల 78 లక్షల 68,వేలు

వారి బ్యాంకు ఖాతాల్లోజమ చేయడం జరిగిందన్నారు .గడచిన ఐదు సంవత్సరాలలో మొత్తం నాలుగు విడతలు కలిపి రూ:63 కోట్ల 18 లక్షల 74,వేలు డ్వాక్రా సంఘాల మహిళల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈరోజు సీతారాంపురం సౌత్ గ్రామంలో 10 గ్రామాలకు జరిగిన కార్యక్రమంలో 404 డ్వాక్రా సంఘాల గ్రూపులకు 4040 మహిళా సభ్యులకు రూ :6 కోట్ల 97 లక్షలు రూపాయలు జమ చేయగా మొత్తం నాలుగు విడుదల కలిపి 27 కోట్ల 88 లక్షల57 వేలు రూపాయలు డ్వాక్రా అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలకి ఈ ప్రభుత్వానికి పాలనలో మార్పును గమనించాలని అన్నారు. ఏ ఆపద వచ్చిన ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ పెంద్ర వీరన్న, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు, జడ్పీ చైర్మన్ బొక్కా రాధాకృష్ణ ఎంపీపీ మైలా బత్తుల సోనీ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, గ్రామసర్పంచ్ లు దొండపాటి వెంకటేశ్,పులపర్తి భ్రమరాంబ, ఎంపీటీసీ ఇంజేటి మేరీ, లేస్ పార్క్ సొసైటీ అధ్యక్షురాలు పులపర్తి మహాలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు పులపర్తి ప్రతాప్, జే వి ఆర్, అద్దంకి బ్రహ్మాజీ, దొంగ మోహన్ రావు,కడలి అలివేలు మంగతాయారు, ఎండి ఓఏంవి రమణ,ఏపి యమ్ పిప్పల్ల పద్మ,సమైక్య ప్రెసిడెంట్లు వివో లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సహాయం చేసిన డైమండ్స్ లయన్స్

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ : స్థానిక బాలికోన్నత పాఠశాల నందు తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొప్పిశెట్టి రమణయ్య ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం జరిగింది. జోన్ చైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు సూచనల తో అమ్రాన్ డిస్టిబ్యూటర్ లయన్ లంకా శ్రీనివాస్ సహకారంతో కేన్సర్ రహిత సానిటరీ ప్యాడ్స్ ను అందించారు. క్లబ్ సెక్రెటరీ మద్దూకూరి మెహర్ ప్రసాద్, సహకారంతో డెటాల్ సోప్స్ అందించారు. స్కై డెంటల్ హాస్పటల్ అధినేత డా కె.ఇ కమల ముఖ్యఅతిథి గా విచ్చేసి పిల్లలకు సీజనల్ వ్యాధులు పై అవగాహన కల్పించారు. చర్మ వ్యాధులు పై జాగ్రత్తలు పాటించాలని డెటాల్ సబ్బులు పంచారు. దాత అమ్రాన్ శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కె.ఇ కమల, చిక్కాల భ్రమరాంబికా పడాల కావ్యరెడ్డి, రేణుక, మాధురి లియో అంబికా, ఇంద్రవాణి, కె.వి.ఎస్. రామాంజనేయులు, కె. రత్నకుమారి, కె. కారుణ్య, కొడమర్తి సుబ్బారావు అభయం లయన్స్ సభ్యులు అమ్రాన్ కంపెనీ సిబ్బంది మౌనికప్రియా పాల్గొన్నారు.